

రైళ్ల రద్దుతో ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి - సామర్లకోట

భారీ వర్షాలు ప్రభావంతో రైళ్ల సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. సోమవారం రద్దు చేసిన రైళ్ల వివరాలను సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ వివరించారు. జన్మభూమి, రత్నాచల్, హటియా బెంగళూరు, వందే భారత్, సింహాద్రి, హౌరా బెంగళూరు, ప్రశాంతి, యశ్వంతూర్పర్ టాటా నగర్, తిరుమల, గౌతమి, గోదావరి ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం నిజాముద్దీన్ మధ్య రెండు వైపులా రాకపోకలను క్రమబద్ధీకరించారు. మొత్తంగా రైల్వే శాఖ 31 రైళ్లను రద్దు చేసి, మరో 13 రైళ్ల రూట్ మార్చినట్లు ఆయన తెలిపారు. వరుసగా రైళ్ల రాకపోకలు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

కిసాన్ డ్రోన్లు ఇస్తారా.?

- మందుల పిచికారీకి వినియోగం
- రాయితీపై ఇచ్చేందుకు గత సర్కార్ నిర్ణయం
- రైతులకు శిక్షణ పూర్తి చేసిన అధికారులు
- కూటమి ప్రభుత్వం పైనే ఆశలు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఆధునిక టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగంలో పురోగతిని సాధించే లక్ష్యంతో గత ప్రభుత్వం కిసాన్ డ్రోన్లను వినియోగంలోకి తెచ్చేందుకు గత ప్రభుత్వం భావించింది. గతేడాది ఖరీఫ్ సీజన్ నుంచే డ్రోన్లను ఉపయోగించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసింది. రాయితీపై వీటిని అందజేయాలని కూడా ప్రతిపాదనలు రూపొందించింది. అయితే వివిధ కారణాల వలన వైసిపి సర్కార్ కార్యక్రమం అమల్లో జాప్యం చేసింది. ఈ లోపు ఎన్నికల ప్రక్రియ ముందుకు రావడంతో ఆ నిర్ణయం ఆచరణలోకి రాలేదు. ఎరువులు, మందులు పిచికారిలో నూతన పద్ధతులను అవలంభించడం వలన జరిగే అవకాశం ఉందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి సర్కారు కిసాన్ డ్రోన్లు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

జిల్లా వ్యాప్తంగా సుమారు 3.10 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది ఖరీఫ్ పంటలు సాగు చేయనున్నారు. ఇందులో 2.26 లక్షల ఎకరాల్లో వరి, 587 ఎకరాల్లో మొక్కజొన్న, 2667 ఎకరాలలో పప్పులు, 8 వేల ఎకరాల్లో పత్తి, 5,520 ఎకరాల్లో చెరకు సాగు జరగనుంది. అయితే పంటలకు చీడపీడలు ఆశించడం వలన రైతులు పెద్దఎత్తున పంటలను నష్టపోతున్నారు. మరోవైపు అధిక ధరలకు పురుగుల మందులను కొనుగోలు చేసి పిచికారీ చేస్తున్నా పూర్తిస్థాయిలో పంటకు స్ప్రే కాకపోవడంతో చీడపీడలు వదలడం లేదు. ఈ నేపథ్యంలో నిముషాల వ్యవధిలోనే సంపూర్తిగా మందులను పిచికారీ చేసేందుకు వీలు కలుగుతుందని భావించిన గత ప్రభుత్వం డ్రోన్లను అందుబాటులోకి తీసుకుని రావాలని చూసింది. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో డ్రోన్ ద్వారా క్రిమిసంహారక మందులు పిచికారీ చేస్తూ ఆశించిన ఫలితాలను సాధిస్తున్నారని వ్యవసాయ శాఖ చెబుతోంది. భవిష్యత్తులో ద్రవరూపంలో వచ్చే నానో యూరియా, డిఎపి ఎరువులకు దీన్ని ఉపయోగించుకునే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. ఎకరాకు కేవలం రూ.100 ఖర్చుతోనే క్రిమిసంహారక మందులు పిచికారీ చేయొచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు.

ఆదాయం కూడా పొందే అవకాశం

డ్రోన్ కొనుగోలు చేసిన రైతులు తమ సొంత పొలాల్లోనే కాకుండా ఇతర రైతుల పంటలకు వినియోగించడం వలన రోజుకు కనీసం 10 ఎకరాల్లో పిచికారీ చేసినా రూ. 4 వేల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వీటి వినియోగంపై రైతుల్లో ఆసక్తి పెంచేందుకు డ్రోన్ ధరలో 40 శాతం రాయితీ ఇచ్చేందుకు ప్రణాళిక చేశారు. డ్రోన్ ఖరీదు రూ.10 లక్షలు అయితే దీనిలో రూ. 4 లక్షలు రాయితీగా ఇవ్వగా రూ.లక్ష రైతు చెల్లించాలి. మిగిలిన రూ.5 లక్షలు బ్యాంకుల నుంచి రుణం ఇప్పించేలా గత ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసింది.

31 మందికి పూర్తయిన శిక్షణ

కిసాన్ డ్రోన్లు అందించే కార్యక్రమంలో భాగంగా యువ రైతులకు గతేడాది 31 మంది యువ రైతులకు గుంటూరులోని ఎన్‌జి రంగా యూనివర్సిటీలో శిక్షణ ఇచ్చారు. ఒక్కో మండలానికి మూడు డ్రోన్లు ఇవ్వాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. తొలి విడతలో జిల్లా వ్యాప్తంగా 25 డ్రోన్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపారు. అయితే విధి విధానాలను మాత్రం గత ప్రభుత్వం విడుదల చేయలేదు. మరోవైపు వివిధ నిబంధనలు విధించడం వలన పలువురు రైతులు ముందుకు రాలేదు. రైతులను గ్రూపులుగా విభజించి డ్రోన్లను రాయితీపై ఇవ్వాలని వ్యవసాయ శాఖ ఆలోచించింది. డ్రోన్ ఆపరేటింగ్ చేసే వ్యక్తి డిప్లొమా, ఇంజనీరింగ్ చేయాలని నిబంధన మొదట్లో విధించారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఈ చదువులు చదివే అవకాశం లేనందున పదో తరగతి, ఇంటర్ చదివినవారిని అర్హులుగా పేర్కొన్నారు. ఈ విద్యార్హతలతోపాటు గ్రూపులో ఒకరికి ఖచ్చితంగా పాస్ పోర్ట్ ఉండాలనే నిబంధన విధించారు. దీంతో రైతులు వెనుకడుగు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో నిబంధనలు సడలించి కిసాన్ డ్రోన్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

శిక్షణ పూర్తి చేశాం...

కిసాన్ డ్రోన్‌ల వినియోగంపై 31 మంది రైతులకు గత ఏడాది శిక్షణ పూర్తి చేసాం. అయితే గత ప్రభుత్వం విధి విధానాలను రూపొందించ లేదు. కేంద్ర ప్రభుత్వం మాత్రం జిల్లాలో స్వయం సహాయక బృందాలకు మూడు డ్రోన్లు ఇచ్చారు. కొత్త ప్రభుత్వంలో కిసాన్ డ్రోన్లు ఇస్తారా లేదా అన్నది మాకు ఇంకా ఎటువంటి సమాచారం లేదు.

ఎన్. విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ జెడ



పిహెచ్‌సిలో వైద్య సేవలు పొందుతున్న డయోరియా బాధితులు

శృంగవరంలో డయేరియా

-పిహెచ్‌సిలో వైద్య సేవలు
-రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని శృంగవరం గ్రామాన్ని డయోరియా చుట్టిముట్టింది. ఆదివారం ఒక్క రోజే 15 మందికి వాంతులు, విరోచనాలతో బాధపడటంతో స్థానిక పిహెచ్‌సికి తరలించారు. అంతకు ముందు రోజు ఆరుగురు రోగులను తరలించారు. ప్రస్తుతం పిహెచ్‌సిలో 21 మంది డయోరియా రోగులకు వైద్య సేవలందించారు. సోమవారం నాటికి ఆరుగురికి డయోరియా లక్షణాల తగ్గడంతో వారిని డిస్‌ఛార్జ్ చేశారు. మిగిలిన వారికి వైద్య సేవలందిస్తున్నారు.

గ్రామంలో రెండు వైద్య శిబిరాల ఏర్పాటు

డయోరియా కేసుల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలతో శృంగవరం గ్రామంలో రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇంటింటి వెళ్లి వైద్య సిబ్బంది వెళ్లి ఎవ్వరికైనా డయోరియా లక్షణాలు కల్గివుంటే వారిని గుర్తించి ప్రాథమిక వైద్యాన్ని అందించి రౌతులపూడి పిహెచ్‌సికి తరలిస్తున్నారు. డయోరియా విస్తరించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిస్తున్నారు. పంచాయతీ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు.

గ్రామాన్ని సందర్శించిన డిఎంహెచ్‌ఒ

డయోరియాతో కొట్టిమిట్టాడుతున్న శృంగవరం గ్రామాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ నరసింహనాయక్ సోమవారం పర్యటించారు. డయోరియా సోకడానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కలుషిత నీరు తాగడం వల్లనే డయేరియా బారిన పడ్డామని స్థానికులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ చేయకపోవడంతో నీరు కలుషితమై డయేరియా సోకినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. గ్రామంలో రెండు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమయన వారికి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అత్యవసరమైతే మెరుగైన వైద్య సేవలు నిమిత్తం రౌతులపూడి పిహెచ్‌సికి తరలించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. అనంతరం పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న డయోరియా బాధితులను ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి జానకిదేవి, వైద్యులు డాక్టర్ పావని తదితర బృందంతో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై చర్చించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రేమ్‌సాగర్, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ నిర్వహణపై సమావేశం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ నిర్వహణపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ నారాయణరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై నిర్వహించే విచారణకు గ్రామస్తులతో మమేకం కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి ఎంఎస్.భాస్కర్, ఎపిఒ జి.కొండలరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎల్‌ఐసి మేనేజర్

ఘనంగా ఎల్‌ఐసి వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం, కోటనందూరు

భారతీయ జీవిత బీమా సంస్థ 68వ వార్షికోత్సవం పిఠాపురం ఎల్‌ఐసి శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వ్యక్తిగతంగా రక్షణ ఇచ్చే బీమా సంస్థ మెరుగైన సేవలందించే సంస్థ ఎల్‌ఐసి ఒకటే అని బ్రాంచ్ మేనేజర్ జూపూడి రాము అన్నారు. బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి బీమా వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత బీమాతోపాటు పొదుపు, కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చే ఏకైక సంస్థ ఎల్‌ఐసి మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వి.శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు రామరాజు, ఏడుకొండలు, డవలం ప్మెంట్ ఆఫీసర్లు ఏజెంట్ అసోసియేషన్ కార్యదర్శి కెవివి.సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే తుని ఎల్‌ఐసి బ్రాంచ్‌లో ఎల్‌ఐసి బీమా వారోత్సవాలను తుని పట్టణ కమిషనర్ వెంకటరావు ప్రారంభించారు. స్థానిక బ్రాంచ్ మేనేజర్ జి.సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి సిబ్బంది కెఎన్‌వి. సత్యనారాయణ, శోభన్ కుమార్, అప్పారావు, సాయిబాబా, ఎల్‌ఐసి ఏజెంట్లు శివరామకృష్ణ, నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు


డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాజులూరు మండలంలోని శీల, మంజేరు, కాజులూరు గ్రామాల్లో రక్తదానం శిబిరాలు నిర్వహించగా, ఆర్యవటం, గొల్లపాలెం, కుయ్యేరు గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. ఆయా శిబిరాల్లో కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని మాట్లాడారు. వందలాది మంది అభిమానులు పవన్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలను వరదలు చుట్టిముట్టిన నేపథ్యంలో పవన్ కళ్యాణ్ వేడుకలకు దూరంగా ఉన్నారని అన్నారు. అయితే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇచ్చిన పిలుపునకు స్పందించిన అభిమానులు పలు రూపాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. మంజేర గ్రామంలో కంకర రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, అన్యం శ్రీరామచంద్రమూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని హుస్సేన్‌పురం నిర్వహించిన ఉచిత రక్తదాన శిభిరాన్ని ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ప్రారంభించారు. గ్రామ నాయకులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 50 మంది యువత రక్తదానాన్ని చేశారు. అలాగే వికె.రాయపురం, బోయినపూడి, సామర్లకోట పట్టణంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిమ్మకాయల రంగనాగ్, తోటకూర శ్రీనివాస్, చల్లా బుజ్జి, గుమ్మళ్ళ రామకృష్ణ, పాలకుర్తి శ్రీనుబాబు, కోట అప్పారావు, చల్లా వెంకటరమణ, చల్లా కొండ పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మహారాణి సత్రం వీధిలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, జనసేన పట్టణ గౌరవాధ్యక్షులు కటారి శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జి.రాగంపేటలో ఎంపీ తంగేళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎంఎల్‌ఎ చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్‌ల ఆధ్వర్యంలో పవన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు. దివిలి గ్రామంంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, రోటరీ సభ్యులు జిఎస్.వెంకటేశ్వరరావు, చౌదరి, టి సత్యనారాయణ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** మండలంలోని లింగంపర్తి గ్రామంలో పవన్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానం, ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.



కరపలో అన్నదానం చేస్తున్న రెడ్డిపల్లి భాస్కర్, తదితరులు



పెద్దాపురంలో...

ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, మాజీ జడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు, పెంటకోట మోహన్ పాల్గొన్నారు. **తాళ్లరేవు** పి.మల్లవరంలో జనసేన నాయకులు విఆర్‌ఎన్‌బి.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 150 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరంలో ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, ముమ్మిడివరం ఎఎంసీ ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ పాల్గొని మాట్లాడారు. తాళ్లరేవులో బొంతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో కుడుపూడి శివన్నారాయణ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వాసంశెట్టి శ్రీనివాస్, కాల సూరిబాబు, జనసేన మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు పాల్గొన్నారు. అలాగే స్థానిక సిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, బొంతు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. **కరప** జనసేన సీనియర్ నాయకులు రెడ్డిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో కేక్‌ను కట్ చేసి పవన్‌కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు భోజనం పంపిణీ చేశారు. అలాగే వసతి గృహం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి నారాయణరావు, భోగిరెడ్డి కొండబాబు, కె.పుష్పరాజ్, పబ్బినీడి వెంకటకృష్ణ, భోగిరెడ్డి గంగాధర్ పాల్గొన్నారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.




తాళ్లరేవులో రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు



కాజులూరులో రక్తదాతకు సర్టిఫికెట్ ఇస్తున్న మంత్రి సుభాష్

ఆయా వేడుకల్లో ఎంఎల్‌ఎ పంతం నానాజీ తనయుడు సందీప్ పాల్గొన్నారు. గొర్రెపూడిలో మొక్కలు నాటారు. పంతం ఫౌండేషన్ సహకారంతో వికలాంగులకు ట్రై సైకిల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, బండారు మురళి, పుణ్యముల అన్నవరం పాల్గొన్నారు. **జగ్గంపేట** జనసేన పార్టీ నాయకుడు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. నరేంద్ర పట్నం గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మొక్కలు నాటారు. మెయిన్ రోడ్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. **యు.కొత్తపల్లి** మండలంలోని కోనపాపపేటలో పవన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పల్లేటి బాపన్నదొర మాట్లాడారు. **కాకినాడ** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస ప్రారంభించారు. వేలాదిమంది శ్యామ్ విద్యార్థుల కోలాహలం మధ్య ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత ఫౌండర్, ఛైర్మన్ గుంటూరి శ్యామ్‌ను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, శ్యామ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శైలజా శ్యామ్, **పిఠాపురం** స్థానిక శ్రీపాద శ్రీవల్లభ సంస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఉదయ శ్రీనివాస్, ఎంఎల్‌సి హరిప్రసాద్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ వర్మ పాల్గొన్నారు. మెగా ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటారు. కుమారపురం గ్రామంలో నాళం నాగేంద్రబాబు ఆధ్వర్యంలో అభయ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, దుప్పట్లు, పంపిణీ చేశారు.

కార్టూ'నిజం'



వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. **శంఖవరం** కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఎంపిపి పర్వత రాజబాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే అన్నవరంలో సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని రాగంపేట రోడ్లోని జగనన్న లే అవుట్ వద్ద వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. అలాగే రాజీవ్ గహ కల్ప కాలనీలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



జగ్గంపేటలో వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్‌పిటిసి

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు వూబా జాన్ మెజెస్, గోకిన సునేత్రదేవి, కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీ నారాయణ, పాగా సురేష్‌కుమార్, పాలికి కుసుమ చంటిబాబు, సేపేని సురేష్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్య లు మన్యం చంద్రరావు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ, మండల పరిధిలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్, సినిమా సెంటర్లలోనూ, కాండ్రకోట, సిరివాడ, కట్టమూరు, ఆర్‌బి.పట్నం తదితర గ్రామాల్లో వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్య క్రమాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, జడ్‌పిటిసి గవరసాన సూరి బాబు, తదితరులు పాల్గొన్నారు. **కరప** స్థానిక పిహెచ్‌సి ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి మండల అధ్యక్షుడు చింత ఈశ్వరరావు, జడ్‌పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, నక్కా వీరభద్ర రావు, సీతారామ రాఘవ, పలివెల నాగేశ్వర రావు, మారెళ్ళ వెంకటరమణ పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలో పలుచోట్ల వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఇంజరం, తాళ్లరేవు చెరువుగట్టు, సంతపేట సెంటర్లలో వైఎస్ఆర్ విగ్రహాలకు జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, చింతలపాటి శ్రీనివాసరాజు, కాదా గోవిందకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి జెడి పెట్ల సూర్యనారాయణరాజు, సర్పంచులు ముద్దన వెంకటశివరాంప్రసాద్, వెంటపల్లి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక మెయిన్ రోడ్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ తోట నరసింహం, జడ్‌పిటిసి ఒమ్మి బిందు మాధవి, వైసిపి నాయకులు రఘురాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గండేపల్లి** ఎంపిపి చల్లగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో స్థానిక చెరువు గట్టు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ తోట నరసింహం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, మద్దిపట్ల రామకృష్ణ, సర్పంచ్ రుత్తల లలిత పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక వైసిపి కార్యాలయం వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి, మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ వంగా గీత పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామర్లకోటలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

పెండింగ్ క్లెయిమ్స్ బిల్లులు విడుదల చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ బిల్స్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో తాడిశెట్టి గంగ అధ్య క్షతన యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ గౌరవా ధ్యక్షులు చింతల సత్యనారాయణ మాట్లాడుతూ చేతి వృత్తులు విచ్ఛిన్నమైన తర్వాత భవన నిర్మాణ రంగమే ఉపాధి కల్పిస్తుందన్నారు. భవన నిర్మాణరంగంలో ఉన్న అన్ని విభాగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగేవన్నారు. ఈ బోర్డు పరిధిలో ఉన్న కార్మికులకు, కార్మిక కుటుంబాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పెదిరెడ్ల విష్ణు, కందిరెళ్ళ దుర్గాప్రసాద్, బూసారి శ్రీను, జోకా సూర్యనారాయణ, నూకతట్టు వెంకటరమణ, కోనాల కుమార్, ముల్లేటి కృష్ణ, లావేటి వెంకటరమణ పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో డిఎంహెచ్ఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - శంఖవరం

స్థానిక పిహెచ్‌సిని డిఎంహెచ్ఒ డాక్టర్ నరసింహా నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి వైద్యుల.శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్‌కుమార్‌తో పిహెచ్‌సి పరిధిలో ఉన్న ఆరోగ్య పరిస్థితులపై సమీక్షించారు.

నేరాలు ఘోరాలు

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని అమ్మణమ్మ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న నేదూరి చల్లారావు(40) స్థానిక దురా ప్రసాద్ పాఠశాల సమీపంలో పొదల్లో అనుమనాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ మూర్తి సిబ్బందితో సంఘటనా ప్రాంతానికి చేరుకుని పంచానామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మూర్తి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు శివారు ధర్మవరం జాతియ రహదారిపై సోమవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తిని అంబులెన్స్ లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని సిఐ సూరిఅప్పారావు తెలిపారు. సుమారు 45 నుంచి 50 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన మృతుని వంటిపై నీలం గళ్ళ లుంగీ, తెలుపు బూడిద రంగు గీత షర్టు ధరించి ఉన్నాడన్నారు. ఆచూకీ తెలిసినవారు 9440796530, 9440796570, 08868 246733 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

బంగారం చోరీ కేసులో సోమవారం చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో కొవ్వూరు సిఐ పి.విజయబాబు ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి బంగారం రికవరీచేసి నిడదవోలు కోర్టుకు హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. గత నెల 28న పసివేదల నుంచి నెలటూరు వైపు ఉదయం ఒక మహిళ వాకింగ్ చేస్తుండగా వీరు ఆమె మెడలో ఉన్న బంగారం గొలుసు దొంగిలించుకు పోయిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రావులపాలెం

మండల కేంద్రం కొత్త కాలనీ లో పేకాడుతున్న అయిదుగురు యువకులను అరెస్టు చేసినట్లు సిఐ జేమ్స్ రత్న ప్రసాద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కొత్తకాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో పేకాఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అయిదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.700 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇంటి సరిహద్దు విషయంలో ఒక మహిళతో గొడవపడి కొట్టి గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన జల్లి నాగమణి కి వివాహం అయ్యింది. ముగ్గురు అమ్మాయిలు సంతానం. భర్త అనారోగ్య కారణంగా ఇంటి వద్ద ఉంటున్నాడు. వీరి ఇంటి పక్కనే ఉంటున్న జల్లి సత్యనారాయణ, జల్లి చంద్రశేఖర్ జల్లిమంగాదేవి, జల్లి రమేష్ లు ఇంటి సరిహద్దు వివాదం కారణంగా తరచూ గొడవ పడుతున్నారు ఈ నేపథ్యంలో సోమవారం నాగమణితో గొడవపడి దుర్భాషలాడి కొట్టి గాయపరిచారు. ఆమెకు గాయాలవడంతో కొత్తపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన ముత్యాల సుబ్బలక్ష్మికి అదే గ్రామానికి చెందిన శ్రీనుతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమార్తె సుబ్బలక్ష్మి భర్త శ్రీను(31) కూలి పని చేసుకుంటూ భార్యా బిడ్డలను పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 19న ఉదయం కూలి పనికి వెళ్లిన భర్త శ్రీను సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు బంధువులు ఇంటి వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం శ్రీను భార్య సుబ్బలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

ఐదు లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్న సంఘటన మండలంలోని ఉచ్చిలి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసు వివరాలు ప్రకారం నాటు సారా విక్రయించడానికి తరలిస్తున్నారన్న విశ్వనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ కి తన సిబ్బందితో ఉచ్చిలి గ్రామం సెంటర్ లో సోమవారం సాయంత్రం ఒక వ్యక్తిని అదుపులో తీసుకుని అతని వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, ఎస్ఎంసి ఛైర్మన్ అర్జున్‌రావు మొక్కలు నాటారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పైల నాయుడు, సాంబమూర్తి, మాజీ సర్పంచ్ పైడ్రాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డికి సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక నల్లచెరువు సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, భగవాన్, కెఎల్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ ఉంటేనే వైద్యం అందిస్తారా?

ప్రజాశక్తి - సామర్లకోట

ఆసుపత్రికి వచ్చిన రోగుల వద్ద సెల్‌ఫోన్ ఉంటేనే వైద్యం అందిస్తారా? అని కౌన్సిలర్ నేతల హరిబాబు వైద్య సిబ్బందిని నిలదీశారు. ఒపి చీటీల కోసం రోగులు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిన సమాచారంతో కౌన్సిలర్ నేతల హరిబాబుతోపాటు, వైసిపి నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, పాలిక చంటిబాబు సోమవారం సిహెచ్‌సికి చేరుకున్నారు. దీనిపై రోగుల ఇబ్బందులను వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. రోగాలతో ఆసుపత్రికి వచ్చే వారిని ఆన్‌లైన్ పేరుతో గంటల తరబడి లైన్లలో ఉంచడాన్ని ఆయన తప్పుబట్టారు. సెల్‌ఫోన్ ఉంటేనే ఒపి చీటీ రాస్తామని సిబ్బంది చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ లేని రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిబ్బందికి, కౌన్సిలర్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిపై వైద్యాధికారి డాక్టర్ పి.అమల వివరణ ఇచ్చినా ఈ పద్ధతిని పక్కన పెట్టి పాద పద్ధతిలోనే చీటీలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై వైద్యాధికారి మాట్లాడుతూ సెల్‌ఫోన్ లేకపోతే వైద్య సేవలకు నిరాకరిస్తున్నామనడంలో వాస్తవం లేదన్నారు. అభా ఐడి జెనరేట్ ద్వారా రోగుల ఓపి నమోదు జరుగుతుందని, అన్ని ఆసుపత్రిల్లోనూ ఈ పద్ధతి కొనసాగుతుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో కొంత సమయం పడుతుండటం వల్ల ఇబ్బందులు ఉన్నాయన్నారు. అంతేతప్ప సెల్‌ఫోన్ లేకపోతే వైద్యం చేయమనే రీతిలో ప్రచారం చేయడం సరికాదన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఎంఎల్ఎ దివ్య పర్యటన

ప్రజాశక్తి - కోటనందూరు


పడవపై వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎంఎల్ఎ దివ్య

నాలుగు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల తాండవ, పంపా రిజర్వాయర్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారాయి. పంపా, తాండవ రిజర్వాయర్ల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో తుని, తొండంగి, మండలాల్లో పలు ప్రాంతాలు ముంపు భారిన పడ్డాయి. తాండవ రిజర్వాయర్‌ను ఆనుకుని ఉన్న రెల్లి కాలనీ వరదనీటితో మునిగిపోయింది. తొండంగి మండలంలో జిల్లేడుపాడు, పెనుమళ్ళపురం, ఆవలధారపాడు గ్రామాల్లో పలు గృహాలతోపాటు, వరి పంట పొలాలు మునిగిపోయాయి. దీంతో సోమవారం ఎంఎల్ఎ యనమల దివ్య ఆయా ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను ఓదార్చారు. వరి పొలాలను పరిశీలించారు. వరద బాధితులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. మునిగిపోయిన వరి పంటల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, మోత్కూరు వెంకటేష్, చింతమనేని అబ్బాయి, ఇనిగంటి సత్యనారాయణ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ వనమాడి

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు

ప్రజాశక్తి - కాకినాడ

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే సురక్షితమని ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్, ఎపి స్టేట్ శాస్త్ర సాంకేతిక మండలి రూపొందించిన గోడపత్రిక ను ఆయన ఆవిష్కరించారు. మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే సురక్షితమని అన్నారు. ప్లాస్టరాఫ్ పారిస్‌తోను, రసాయనిక రంగులద్ది తయారుచేసిన ప్రతిమలైతే నీటికాలుష్యానికి కారణం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ జి.సాయినందకుమార్, కో-ఆప్షన్ మెంబర్ పి.లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి


సిసి రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎంఎల్‌సి

నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలని ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎంఎల్‌సి పి.హరిప్రసాద్ ఆదేశించారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పాడ ప్రధాన రోడ్డు నుంచి ఎస్‌సి పేటకు వెళ్లే మార్గంలో చేపట్టే రూ.36 లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన నిర్మాణాలను సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే వాకతిప్ప, ఉప్పాడ, మూలపేట, కొత్త మూలపేట గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, మురాలశెట్టి సునీల్, సానా నాగు, ధనబాబు, బుజ్జి, ఉమ్మడి జాను, ఎంపిడిఒ నారాయణరావు పాల్గొన్నారు.

హుస్సేన్‌పురం అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం హుస్సేన్‌పురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హుస్సేన్‌పురం గ్రామంలో రూ.30 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే పెద్దాపురం నియోజక వర్గానికి రూ.20 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలో రానున్న రోజుల్లో రెండు దేవాలయాల అభివృద్ధి, ఒక ప్రధాన రహదారి నిర్మాణం, ఎస్‌సి పేటలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, షెల్టర్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

125 ఎకరాల్లో నీట మునిగిన పంట

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని 125 ఎకరాల వరి పంట నీట మునిగింది. మండలంలోని తిరుమలి, ఎర్రవరం గ్రామాల్లో నీట మునిగిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి సోమవారం సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. వరి పంట ప్రస్తుతం నాట్లు వేసి 20-40 రోజులు అయినందున వీలైనంత తొందరలో నీరు బయటికి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజులు పైబడి నీరు నిల్వవుంటే నష్ట తీవ్రత అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. పంట పిలకలు కట్టే దశలో ఉంటే నీరు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల న్యూ రేట్ ఆఫ్ పటాస్ వేయాలన్నారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ల నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల కార్బెండిజం, మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలన్నారు. అవకాశముంటే డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పర్యటనలో బస మహాలక్ష్మి, మైరాల కనకారావు, రైతులు చిలకమర్తి సుబ్రమణ్యం, తోట లోవబాబు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఆదిత్య విద్యార్థులు

ప్రజాశక్తి - గండేపల్లి


మొక్కలను పంపిణీ చేస్తున్న ఆదిత్య ప్రతినిధులు

ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సూరంపాలెం గ్రామంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి వృక్షాలుగా పెంచేలా గ్రామస్తులకు అవగాహన కలిగించాలని అన్నారు. వైస్ ఛాన్సలర్. డాక్టర్ ఎంబి.శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను ప్రతి విద్యార్థి బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలన్నారు. డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంఘ సేవను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ వి.సత్యనారాయణ, డాక్టర్ బిహెచ్‌వి.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఒలు బి.రాంబాబు, ఐవి.ఆంజనేయులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోల్‌కత్తా వైద్యురాలిపై జరిగిన ఘాతుకంపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తాళ్లరేవు సంతపేట సెంటర్ నుంచి చెరువుగట్టు సెంటర్ వరకూ ర్యాలీ జరిగింది. చెరువుగట్టు సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి వైద్యురాలి ఘటన పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, దడాల సాల్మన్ రాజు, బీర జార్జిముల్లర్, పంపన ప్రసాద్, ప్రజా ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సవ మండపాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - పెద్దాపురం


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారామారావు

డివిజన్ పరిధిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసే గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులతో గణపతి మండపాల ఏర్పాటుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసే అన్ని కార్యక్రమాలు ముందుగా అధికారులకు తెలియజే యాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహశీల్దార్ వెంకటలక్ష్మి, సిఐ టి.క్రాంతికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుడివాడలో ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విష జ్వరాల నేపథ్యంలో సోమవారం మండలానికి చెందిన గుడివాడలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర పీడితులను గుర్తించి వారిని వైద్య శిబిరానికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్ జోయల్, ఎఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా వర్కర్లు విజయ, శాంతకుమారి, చక్రవేణి, టిడిపి నాయకులు గోపాలకృష్ణ, సిహెచ్ సత్యనారాయణ, బుజ్జి పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి - శంఖవరం


వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

గత మూడు రోజులుగా కురిసిన వర్షాలతో ముంపునకు గురియైన ప్రాంతాలను ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ సోమవారం పర్యటించారు. మండలంలోని కత్తిపూడి, గాబు వారి చెరువు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిని దిగువకు పారేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.64 కోట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం హుండీల లెక్కింపు ద్వారా రూ.1,64,18,601 ఆదాయం వచ్చిందని దేవస్థానం అకౌంట్స్ విభాగం అధికారి అనకాపల్లి ప్రసాద్ తెలిపారు. సోమవారం రత్నగిరిపై నిత్య కల్యాణ మండపంలో ఇఒ కె.రామచంద్రమోహన్, ఛైర్మన్ ఐవి.రోహిత్‌ల సమక్షంలో అధికారులు వివిధ హుండీల కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతోపాటు, 44 గ్రాముల బంగారం, 880 గ్రాములు వెండి, వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు ఆయన తెలిపారు.



తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విజయవాడ వరద బాధితులకు సహాయం

వరద బాధితులకు 'తిరుమల' సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విజయవాడ నగరమంతటా మునిగిపోవడంతో వరద బాధితులకు 4000 బిర్యానీ ప్యాకెట్లు, పెరుగు అన్నం, వాటర్ ప్యాకెట్లు పంపిస్తున్నట్టు తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజనీ దేవి తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఆకలితో ఉండకూడదని తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రేపు మరో 10000 మందికి ఆహార పొట్లాలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపల్ యు.శ్రీహరి పాల్గొన్నారు.

గెయిల్ ఆధ్వర్యంలో...

రాజమండ్రి గెయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో 40 వేల బిస్కెట్ ప్యాకెట్లను జిల్లా అధికారుల ద్వారా పంపిణీ చేసేందుకు గెయిల్ ఇండియా లిమిటెడ్ అధికారులు సిద్ధం చేసినట్లు తెలిపారు.

చవితి ఉత్సవ జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం


దరఖాస్తులు అందజేస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్

వినాయ చవితి ఉత్సవ జాగ్రత్తలపై ఉత్సవ కమిటీలతో ఎస్ఐ రామ్ కుమార్ సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. తహశీల్దారు శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేయాలనుకుంటున్నవారికి రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపరాఉ. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రజలకు అన్ని రకాల అనుమతులు మంజూరును సులభతరం చేసిందని తెలిపారు.

ఎంపిటిసి సభ్యునికి మాతృవియోగం

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి నాయకుడు మాజీ ఎంపిటిసి సభ్యుడు యాంద్ర వీరబాబు మాతృమూర్తి సూర్యకాంతం(60) సోమవారం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు ఆమె మృతికి మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎంపిపి కుసుమ వనజ కుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు, జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ, కాంగ్రేగుల బాబి తదితరులు సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

గ్రామాల్లో వన మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ జి.సుధ ఆధ్వర్యంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ రాజేశ్వరరావు, వన మహోత్సవ కార్యక్రమములో పాల్గొని స్వదేశీ మొక్కలు నేరేడు, చింత, మారేడు మొదలగు రకాలైన మొక్కలు నాటారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రకతిని, చెట్లను చూసి జీవితాన్ని మలుచుకోవాలని తెలిపారు. ఓ చిన్న విత్తనం నెమ్మదిగా ఎదుగుతూ మహా వక్షం అవుతుందన్నారు. విత్తనం కాంతి వైపు ప్రగతి వైపే పయనిస్తుందని వక్ష జాతుల ఎంపిక చాలా కీలకమని ఎంపిడిఒ తెలియజేశారు.

పంచాయతీ కార్మికురాలు వీరరాఘవకు సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద గ్రామంలో 25 సంవత్సరములుగా మంచినీటి ట్యాంకు నిర్వహిస్తు గ్రామానికి విశేష సేవలందిస్తున్న గాడా వీరరాఘవను ఘనంగా సన్మానించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆమెను సోమవారం సత్కరించారు. అదేవిధంగా ఆమెకు నిత్యావసర వస్తువులు, నగదు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎంగా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కల్యాన్ పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి విశేష కషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, టిడిపి, జనసేన,ర బిజెపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని బిల్లాకుర్రుశివారు డేగలవారిపాలెం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని కొత్తపేట యునైటెడ్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించి సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తారు ముందుగా కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు పుట్టినరోజు కేక్ కట్ చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. కార్యక్రమంలో బిల్లకూరు శివారు గ్రామాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు